# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
**తేదీ : 06 మార్చి, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా !**

**విషయం : తుందుర్రులో మెగా ఆక్వా ఫుడ్ పార్క్ ప్రతిపాదనను ఉపసంహరించాలని కోరుతూ...**

తుందుర్రులో ఆక్వామెగా ఫుడ్‌పార్క్ నిర్మాణాన్ని గడిచిన మూడు సంవత్సరాలుగా స్థానికంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తుందుర్రు, జొన్నలగరువు, కంసాలీబేతపూడి, శేరేపాలెం, మొగల్తూరు, ముత్యాలపల్లి, వారతిప్ప, కొత్తోట, కోమటితిప్ప గ్రామాల ప్రజలు తమ ఉపాధి దెబ్బతింటుందని ఆందోళన చేస్తున్నారు. ఈ ఫుడ్‌పార్క్ నిర్మాణం వల్ల పరిసర పొలాల్లో పంటలు దెబ్బతినడంతోపాటు పక్కనే ఉన్న గొంతేరు డ్రెయిన్ కాలుష్యమయమై మత్స్య సంపద దెబ్బతింటుంది. మంచినీటి చెరువుల కాలుష్యం, డ్రెయిన్ల కాలుష్యంతో పశుసంపద కూడా క్షీణిస్తుంది. ఇప్పటికే జిల్లాలో రొయ్యల శుద్ధి కర్మాగారాలు నిర్మించిన ప్రాంతాల్లో పంటలు పాడవడం, త్రాగడానికి, వాడకానికి నీళ్ళు పనికిరాకుండా పోవడం చూసిన ప్రజలు తమ అనుభవం నుండి దీన్ని వ్యతిరేకిస్తున్నారు. జిల్లా అధికారులకు చాలాసార్లు విన్నవించుకొన్నారు అయినా ఫలితంలేదు. ప్రైవేటు ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్మాణం మొండిగా కొనసాగిస్తున్నది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడం ఏరీతిగానూ సమంజసం కాదు. అందువల్ల తమరు జోక్యం చేసుకొని దీని నిర్మాణం ఆపుచేయించాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి